ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.27.06.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన మూలస్తంభంగా ఉన్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
   దేశంలో చేపట్టనున్న జనాభా లెక్కల్లో కుల గణన కూడా జరగనుందని కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖ సహాయ మంత్రి రామదాస్ అథవాలే చెప్పారు.
2. చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ (SCO) రక్షణ శాఖ మంత్రుల సమావేశంలో భారత్ ఉమ్మడి పత్రంపై సంతకం చేయలేదని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు.
3. 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక కావడం పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు.

------------------------

**PREZ – MSME**

దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, MSME పర్యావరణ వ్యవస్థ బలమైన మూలస్తంభంగా ఉందని, ఇది బలమైన దేశ స్థిరమైన ఆర్థిక అభివృద్ధికి చాలా అవసరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ MSME దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ, MSME రంగం దేశ పురోగతిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ రంగం దేశ GDPకి 30 శాతం, తయారీ రంగానికి 36 శాతం ఎగుమతులకు 45 శాతం దోహదపడుతుందని చెప్పారు. MSME రంగం దేశ GDPకి గణనీయంగా దోహదపడటమే కాకుండా అట్టడుగు స్థాయిలో ఆవిష్కరణలను కూడా ప్రోత్సహిస్తుందని ముర్ము అన్నారు. MSME రంగం గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో ఉపాధి

అవకాశాలను సృష్టిస్తుందని, బలహీన వర్గాల సాధికారతకు, సమ్మిళిత అభివృద్ధికి కూడా సహాయపడుతుందని కూడా రాష్ట్రపతి అన్నారు.

**Byte - Droupadi Murmu**

**NSD**

---------------------------

**ATHAVALE**

దేశంలో చేపట్టనున్న జనాభా లెక్కల్లో భాగంగా కుల గణన కూడా జరగనుందని కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖ సహాయ మంత్రి రామదాస్ అథవాలే ఈరోజు చెప్పారు. ఈరోజు ఆయన హైదరాబాదులో విలేకరులతో మాట్లాడుతూ క్రైస్తవ మతానికి మారిన వారికి కూడా రిజర్వేషన్లు ఇవ్వాలని వివిధ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. ఇప్పటికే క్రైస్తవ వర్గానికి ఆర్థికంగా వెనుకబడిన వర్గంలో రిజర్వేషన్ ఉందని, మతం ప్రాతిపదికన రిజర్వేషన్ ఇవ్వడం సాధ్యం కాదని అథవాలే స్పష్టం చేశారు. 20047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ను తీర్చిదిద్దేందుకు అందరికీ న్యాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని అథవాలె చెప్పారు.

**BYTE ATHAVALE**

**DESK**

--------------------

**SITHARAMAN - BANKS EARLY**

వివిధ ప్రమాణాలపై ప్రభుత్వ రంగ బ్యాంకుల పనితీరును సమీక్షించడానికి న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థిక సేవల శాఖ కార్యదర్శి ఎం. నాగరాజు, ప్రభుత్వ రంగ బ్యాంకుల మేనేజింగ్ డైరెక్టర్లు, CEOలు పాల్గొన్నారు.

**NSD**

---------------------------

**JAISHANKAR – SCO**

చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ (SCO) రక్షణ శాఖ మంత్రుల సమావేశంలో భారత్ ఉమ్మడి పత్రంపై సంతకం చేయలేదని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. ఒక దేశం ఉగ్రవాదం గురించి ప్రస్తావించడానికి ఇష్టపడలేదని తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు

విలేకరులతో డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ.... ఉగ్రవాదాన్ని ఎదుర్కునే లక్ష్యంతో SCO ఏర్పడిందని అన్నారు. ఉమ్మడి పత్రంలో ఉగ్రవాదం గురించి ప్రస్తావించకపోతే, భారత్ దానిపై సంతకం చేయదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టంగా చెప్పారని అంటూ.... జైశంకర్...

**Byte - S Jaishankar**

**NSD**

---------------------------

**GOVERNOR**

మాజీ ప్రధానమంత్రి భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ఈరోజు హైదరాబాదులోని రాజ్ భవన్ లో ఆయన చిత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భం పివికికి నివాళి అర్పిస్తూ గవర్నర్ ఆయన గొప్ప పండితుడని ఆధునిక భారతదేశ రూపు రేఖలను మార్చడంలో కీలకపాత్ర వహించిన రాజనీతిజ్ఞుడనీ పేర్కొన్నారు. వార్షిని నాయకత్వంతో పివి నరసింహారావు ఆర్థిక సరళీకరణ విద్యా రంగాల్లో గొప్ప పరివర్తన విదేశాంగ విధానం తీసుకువచ్చారని అసాధారణమైన జాతి పట్ల అంకిత భావం కల నాయకుడని గవర్నర్ పేర్కొన్నారు.

**DESK**

--------------------

**JAISHANKAR - IRAN**

ఇరాన్‌లోని ప్రస్తుత పరిస్థితిపై విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చీతో చర్చించారు. భారతీయ పౌరులను సురక్షితంగా తరలించడానికి వీలు కల్పించినందుకు ఇరాన్ విదేశాంగ మంత్రికి కూడా డాక్టర్ జైశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితిలో ఇరాన్ తమ అభిప్రాయాలను, ఆలోచనను పంచుకుందని డాక్టర్ జైశంకర్ సామాజిక మాద్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

--------------------------

**INDIA - LOCOMOTIVES EXPORT**

3300 హార్స్ పవర్ కలిగిన పది డీజిల్ ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లను మన దేశం మొజాంబిక్‌కు ఎగుమతి చేస్తోంది. బనారస్ లోకోమోటివ్ వర్క్స్ తయారు చేసిన ఈ రైలు ఇంజిన్లు సాంకేతికంగా అభివృద్ధి చెందినవి మాత్రమే కాకుండా డ్రైవర్ కోసం అనేక ప్రత్యేక సౌకర్యాలను కూడా కలిగి ఉన్నాయి. ఇందులో సౌందర్యవంతమైన క్యాబిన్ డిజైన్, టాయిలెట్ సౌకర్యాలు, రిఫ్రిజిరేటర్ తదితర సౌకర్యాలు ఉన్నాయి. ఈ పది లోకోమోటివ్‌లలో, రెండు లోకోమోటివ్‌లను ఈ నెలలో మొజాంబిక్‌కు ఎగుమితి చేయగా మిగిలిన ఎనిమిది లోకోమోటివ్‌లను ఈ సంవత్సరం చివరి నాటికి డెలివరీ చేయాలని నిర్ణయించినట్లు రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ ఆకాశవాణికి తెలిపారు.

**NSD**

---------------------------

**SHAH - WORLD POLICE GAMES**

2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక కావడం పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రతి పౌరుడికి చాలా గర్వకారణమైన క్షణం అని సామాజిక మాధ్యమ పోస్ట్ లోఅమిత్ షా పేర్కొన్నారు. ఈ క్రిడలను నిర్వహించడానికి ప్రతిష్టాత్మకమైన బిడ్‌ను భారత్ గెలుచుకోవడం అంటే మన దేశంలో లభించే విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించడంగా భావించాలని వ్యాఖ్యానించారు. పోలీసు, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ దళాలు 50 కి పైగా క్రీడలలో పోటీ పడటానికి అహ్మదాబాద్ వేదిక కానుంది.

**NSD**

---------------------------

**DAY IMD- WEATHER**

రానున్న 2 నుండి 3 రోజుల్లో దేశ వ్యాప్తంగా రుతుపవనాలు విస్తరిస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. సౌరాష్ట్ర, కచ్‌లలో ఈరోజు అత్యంత భారీ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సందర్భంగాఐఎండీ శాస్త్రవేత్త నరేష్ కుమార్ ఆకాశవాణితో మాట్లాడుతూ..

**SB - Naresh Kumar**

**NSD**

---------------------------

**KARNATAKA-TIGERS**

కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలోని మలే మహదేశ్వర కొండల వన్యప్రాణుల అభయారణ్యంలో ఒక పులి దాని నాలుగు పిల్లలు చనిపోయినట్లు గుర్తించారు. ఈ పులులను చంపడానికి ఆవు కళేబరంలో విషం కలిపినట్లు అటవీ అధికారుల భావిస్తున్నారు. చనిపోయిన పులుల శవపరీక్షను ఈరోజు నిర్వహిస్తున్నట్లు అడవుల పరిరక్షణ ప్రధానాధికారి ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించామని, మూడు రోజుల్లో నివేదిక అందుతుందని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే తెలిపారు.

**NSD**

---------------------------

**DIWAKER DP-I**
**27.06.2025**
**JAISHANKAR - SCO**

External Affairs Minister Dr S Jaishankar today said that India has not signed the joint document at the Shanghai Cooperation Organisation (SCO) Defence Ministers' meeting in China, as one country did not want to make a reference to terrorism. Talking to reporters in New Delhi, Dr Jaishankar said, the SCO was formed with the objective of fighting terrorism. He said, Defence Minister Rajnath Singh clearly said that if there is no mention of terrorism in the joint document, India will not sign it.

(**Byte - S Jaishankar)**

**https://x.com/ANI/status/1938474329060110800**

**<><>DIPENDRA/1310**

**DIWAKER DP-I 27.06.2025**
**DAY IMD- WEATHER**

The India Meteorological Department has forecast Monsoon to cover the entire country in the next 2 to 3 days. The weather agency has predicted extremely heavy rainfall conditions over Saurashtra and Kutch today. Talking to Akashvani News, IMD Scientist, Naresh Kumar said that

heavy to very heavy rainfall is predicted over Western part of the country today.

**[ SB - Naresh Kumar / mail ]**

**<><>ADARSH/1336**

**GAURAV EP-I 27-06-2025**

**SHAH - WORLD POLICE GAMES**

Union Home Minister Amit Shah expressed his joy over India being designated as the host country for the 2029 World Police and Fire Games. In a social media post, Mr. Shah said that it is a moment of great pride for every citizen. He remarked that India winning the prestigious bid to host the event is a global recognition of its sprawling sports infrastructure. The Home Minister added that Ahmedabad being selected as the venue for the event, which brings together police, fire, and disaster services to compete in more than 50 sports, is a testament to the city's rising stature as a sporting destination.

**<><>ADARSH/1725**

**GAURAV EP-I 27-06-2025**

**JAISHANKAR - IRAN**

External Affairs Minister Dr S Jaishankar today spoke with Foreign Minister of Iran, Seyed Abbas Araghchi on the current situation in Iran. In a social media post, Dr Jaishankar said that he appreciates him sharing Iran’s perspective and thinking in the current complex situation. He also thanked the Iranian Foreign Minister for facilitating the safe evacuation of Indian nationals.

**<><>ADARSH/1636 HRS**

**DIWAKER DP-I**
**27.06.2025**

**PREZ - MSME**